ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :318 | హైదరాబాద్ | శుక్రవారం | సెప్టెంబర్ 11 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi.com,

# సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా రాజ్యమేలుతుంది...

అవినీతి మత్తులో హుజూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం...రిజిస్ట్రేషన్లలో అక్రమ వసూళ్లు.. ప్రతి పనికి ఒక రేట్ పిక్స్...?సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హుజూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఫైళ్లను బట్టి అదనపు వసూళ్లు జరుగుతున్నాయన్న వాదనలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.స్థానికుల ప్రకారం, సాధారణ రిజిస్ట్రేషన్లతో పాటు వివాదాస్పద భూముల వ్యవహారాల్లో మరింత ఖర్చు అవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ?అయితే, ఈ ఆరోపణలపై అధికారుల స్పందన స్పష్టంగా తెలియాల్సి ఉంది.



## ▶ఏజెంట్ తో వెళ్తేనే ఫైల్లు ముందుకు...




కార్యాలయంలో ఏజెంట్ల ప్రమేయం అధికంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.“ఏజెంట్ లేకుండా పని కష్టంగా మారుతోంది” అనే భావన కొంతమంది పౌరుల్లో ఉందని తెలుస్తోందిదఅయితే, ఈ విషయంపై సంబంధిత అధికారుల నుంచి అధికారిక వివరణ రావాల్సి ఉంది. ప్రజా సేవా కేంద్రాల్లో పారదర్శకత మరింత బలోపేతం కావాలని పలువురు కోరుతున్నారు.

## ▶ఆన్‌లైన్ వ్యవస్థ అమలైన అవినీతి తగ్గట్లే...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, ప్రాక్టికల్




అమలులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ లోపాలను సరిదిద్దితే ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




## ▶అధికారులు మొద్దు నిద్ర విడి సమస్యలను పరిష్కరించాలి..

ఇప్పటికైనా సూర్యాపేట జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర విడి రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించాలని కార్యాలయ పరిసరాల్లో పారదర్శక వ్యవస్థను బలోపేతం చేయాలని అవసరమైతే విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారుప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా నిలవాలనే ఆశతో, ఆరోపణలపై స్పష్టత రావాలని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడ లేని అవినీతి నిరోధక విజిలెన్స్ అధికారులు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

| సంపుటి : 3 | సంచిక :318 | హైదరాబాద్ | శుక్రవారం | సెప్టెంబర్ 11 2026 | పేజీలు : 4 వెల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi.com,

# ఆన్‌లైన్ సేవల్లో భద్రతా లోపాలు

- నోయిడాలో మహిళను వేధించిన డెలివరీ రైడర్
- వ్యక్తిగత డేటా దుర్వినియోగంపై ఆందోళనలు
- వ్యక్తిగత నంబర్‌కు అసభ్యకర సందేశాలు
- డేటా గోప్యత, భద్రతపై దేశవ్యాప్తంగా ఆందోళన



10,సెప్టెంబర్ (మనప్రజాప్రతినిధి):ఆన్‌లైన్ డెలివరీ, రైడ్ సేవలను వినియోగిస్తున్న మహిళల భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఓ పార్శిల్ డెలివరీ రైడర్ మహిళ వ్యక్తిగత మొబైల్ నంబర్‌కు అసభ్యకర సందేశాలు పంపిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పార్శిల్ డెలివరీ పూర్తయిన తర్వాత కూడా వినియోగదారుల వ్యక్తిగత వివరాలు దుర్వినియోగం అవుతున్నాయనే ఆందోళనలను ఈ ఘటన మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. వివరాల ప్రకారం, నోయిడాకు చెందిన ఓ మహిళ ఆన్‌లైన్ ద్వారా పార్శిల్ డెలివరీ సేవను బుక్ చేసుకుంది. డెలివరీ పూర్తయిన అనంతరం సంబంధిత రైడర్ ఆమె వాట్సాప్ నంబర్‌కు వ్యక్తిగత సందేశాలు పంపుతూ వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. మహిళ హెచ్చరించినప్పటికీ రైడర్ నిర్లక్ష్యంగా స్పందించి ఫిర్యాదు చేసుకోవచ్చంటూ సవాల్ 2

# భారత్ వద్ద 190 అణ్వాయుధాలు

- ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ నివేదిక వెల్లడి
- అదనంగా 30 వార్‌హెడ్స్ అభివృద్ధి దశలో ఉన్నట్లు అంచనా
- 160 అణ్వాయుధాలు తక్షణ వినియోగానికి సిద్ధమని నివేదిక
- అణ్వస్త్ర సామర్థ్యాన్ని ఆధునీకరిస్తోందని వ్యాఖ్య



అమరావతి, సెప్టెంబర్ 10, (మనప్రజాప్రతినిధి) గంటల తరబడి సమీక్షలు నిర్వహించడం కంటే క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రతిస్పందించే పాలన నుంచి చురుకైన, ముందస్తు చర్యలు తీసుకునే పాలన వైపు అధికారులు మారాలని స్పష్టం చేశారు. మంచి ఆలోచనలు ఉండటం మాత్రమే సరిపోదని, వాటిని సమర్థంగా అమలు చేసినప్పుడే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన, పాలనలో తీసుకురావాల్సిన మార్పులు, అభివృద్ధి లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజా సేవకులుగా అహంభావాలకు తావివ్వకుండా పనిచేయాలని సూచించిన ముఖ్యమంత్రి, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలంటే ముందుగా యాజమాన్య బాధ్యతను స్వీకరించాలని అన్నారు. ఫైళ్లు పెండింగ్‌లో ఉండటం అంటే అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నట్లేనని, ప్రజల ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండటం అంటే న్యాయం ఆలస్యమవుతున్నట్లేనని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులను నిర్భయంగా తెలియజేయాలని, సమస్యలను దాచిపెట్టకుండా బహిరంగంగా చర్చిస్తేనే పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. సాధారణ పరిపాలన కాదు, ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.శాఖలు, జిల్లాలు, సెక్రటరీలు, కలెక్టర్లు ఒకరితో ఒకరు ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంలో పనిచేయాలని చంద్రబాబు సూచించారు. "వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్" అనే భావనతో అందరూ పనిచేస్తే స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడం సులభమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి అధికారి ఒక జట్టు సభ్యుడిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల అంచనాలను అందుకునే విధంగా పరిపాలనలో నూతన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించిన "సీఈఓ టు వాటర్‌మ్యాన్" కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి, ఆ గుర్తింపు తనకు ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు. కరవు ప్రాంతాలకు, నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు సాగునీరు అందించడం తనకు నిజమైన సంతృప్తిని ఇచ్చిందన్నారు. నీటి భద్రత, నీటి సంరక్షణ చర్యలను గుర్తించి "వాటర్ మ్యాన్"గా అభివర్ణించడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న అధికారులు, మంత్రులు నిలబడి చప్పట్లతో ఆయనకు అభినందనలు తెలిపారు.గత 27 నెలల్లో రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టామని, రూ.1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశామని చంద్రబాబు వెల్లడించారు. హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్-1, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని అందించామని తెలిపారు. 2

# మెగా డీఎస్సీపై జగన్ సంచలన ఆరోపణలు

- నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని విమర్శ
- త్వరలోనే అన్ని ఆధారాలు బయటపెడతానన్న జగన్
- స్పోర్ట్స్ కోటా, ర్యాంకుల కేటాయింపుపై ప్రశ్నలు
- ప్రతిపక్షాలు, జర్నలిస్టులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపణ



3

## హద్దులు దాటుతున్న ప్రతిపక్షం-పాలకపక్షం



- ప్రజాస్వామ్యానికి పరీక్షగా తెలంగాణ అసెంబ్లీ
- సభలో ఘర్షణలు.. ప్రజల సమస్యలు ఎక్కడ?
- రాజకీయ ప్రతీకారాలా.. ప్రజా ప్రయోజనాలా?
- సభలో సంయమనం.. ప్రజాస్వామ్యానికి రక్షణ

2

## బాలల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీం ఆందోళన

- 18 ఏళ్లలోపు వారి సోషల్ మీడియా వినియోగంపై సుప్రీంకోర్టు దృష్టి
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ
- తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయాలన్న పిటిషన్
- కిడ్నాప్ కేసుల దర్యాప్తుకు ఏకీకృత విధానం కోరిన న్యాయస్థానం



2

## ఫలితాలే పాలనకు కొలమానం

- జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- రియాక్టివ్ నుంచి ప్రో-యాక్టివ్ పాలనకు మారాలని సూచన
- వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్ లక్ష్యంగా ముందుకు సాగుదామని పిలుపు
- 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమని వ్యాఖ్య

అమరావతి, సెప్టెంబర్ 10, (మనప్రజాప్రతినిధి) గంటల తరబడి సమీక్షలు నిర్వహించడం కంటే క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రతిస్పందించే పాలన నుంచి చురుకైన, ముందస్తు చర్యలు తీసుకునే పాలన వైపు అధికారులు మారాలని స్పష్టం చేశారు. మంచి ఆలోచనలు ఉండటం మాత్రమే సరిపోదని, వాటిని సమర్థంగా అమలు చేసినప్పుడే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన, పాలనలో తీసుకురావాల్సిన 3

# ఆన్‌లైన్ సేవల్లో భద్రతా లోపాలు

మెదటి పేజీ తరువాయి



విసిరినట్లు సమాచారం. ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విస్తృత చర్చకు దారితీసింది. ఈ ఘటనతో ఆన్‌లైన్ సేవల సంస్థల వద్ద భద్రపరచబడుతున్న వినియోగదారుల వ్యక్తిగత సమాచారం ఎంత సురక్షితంగా ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫోన్ నంబర్లు, చిరునామాలు వంటి వివరాలు సేవల నిర్వహణ కోసం మాత్రమే వినియోగించాల్సి ఉండగా, వాటి దుర్వినియోగం మహిళల్లో భయాందోళనలకు కారణమవుతోంది. డేటా రక్షణకు సంబంధించి మరింత కఠినమైన విధానాలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఇదే తరహా సంఘటనలు పలు నగరాల్లో వెలుగుచూడటం ఆందోళన కలిగిస్తోంది. మహిళలకు అసభ్యకర సందేశాలు పంపడం, వ్యక్తిగత ప్రశ్నలు అడగడం, ప్రయాణం అనంతరం సంప్రదించడం వంటి ఆరోపణలు పలుమార్లు నమోదయ్యాయి. కొన్ని సందర్భాల్లో మహిళల భద్రతకు ముప్పు కలిగించే పరిస్థితులు కూడా ఎదురైనట్లు వార్తలు వెలువడ్డాయి. మహిళల భద్రత విషయంలో రవాణా, డెలివరీ సేవల సంస్థలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సామాజిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. డ్రైవర్లు, డెలివరీ సిబ్బందిపై కఠిన ధృవీకరణ ప్రక్రియలు అమలు చేయడంతో పాటు వినియోగదారుల వివరాలకు పరిమిత ప్రాప్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఘటనపై స్పందించిన సంబంధిత సంస్థ, మహిళ ఫిర్యాదును అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. మహిళల భద్రత, గౌరవం తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంటూ అవసరమైన వివరాలను అందించాలని కోరింది. ఈ ఘటన నేపథ్యంలో దేశవ్యాప్తంగా మహిళల భద్రత, డేటా గోప్యతపై మరింత చర్చ జరుగుతోంది.

# బాలల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీం ఆందోళన

మెదటి పేజీ తరువాయి




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10, (మనప్రజాప్రతినిధి) 18 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా, ఇతర డిజిటల్ వేదికలను వినియోగిస్తున్న నేపథ్యంలో వారి భద్రత కోసం మరింత పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. మైనర్లతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు నేరుగా ఒప్పందాలు కుదుర్చుకోకుండా తగిన నియంత్రణలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం సహా సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది. పిల్లల భద్రత విషయంలో భారతదేశంలో మరిన్ని రక్షణ చర్యలు అవసరమని ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది హెచ్‌ఎస్ ఫూల్కా వాదనలు వినిపించారు. ఫేస్‌బుక్, స్నాప్‌చాట్ వంటి కొన్ని వేదికలు 13 ఏళ్ల వయస్సు నుంచే ఖాతాలు తెరవడానికి అనుమతిస్తుండగా, భారత చట్టాల ప్రకారం 18 ఏళ్లలోపు వారంతా మైనర్లుగా పరిగణించబడుతున్నారని పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో డిజిటల్ వేదికల వయస్సు నిబంధనలు, భారత చట్టాల మధ్య వ్యత్యాసాన్ని సరిచేయాల్సిన అవసరం ఉందని వాదించారు. పిల్లలు డిజిటల్ వేదికలను ఉపయోగించే సమయంలో వారి వయస్సును కచ్చితంగా నిర్ధారించే విధానం ఉండాలని పిటిషన్‌లో కోరారు. అలాగే వారి వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం, ప్రమాదకర కంటెంట్ నుంచి వారిని కాపాడడం, ఆన్‌లైన్ వేధింపులు మరియు దోపిడీ నుంచి రక్షణ కల్పించడం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలకు సంబంధించిన డేటా సేకరణ, వినియోగం విషయంలో కఠినమైన నియంత్రణలు అవసరమని అభిప్రాయపడ్డారు. చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూజ్ మెటీరియల్ (జూజూావీ) నియంత్రణ విషయంలో కూడా పిటిషన్ కీలక అంశాలను లేవనెత్తింది. పిల్లలకు సంబంధించిన అభ్యంతరకర కంటెంట్‌ను గుర్తించి వెంటనే తొలగించేందుకు ఆటోమేటెడ్ కంటెంట్ ఫిల్టరింగ్ వ్యవస్థలను తప్పనిసరి చేయాలని కోరింది. ప్రస్తుతం ఉన్న చట్టాలు కఠినంగా ఉన్నప్పటికీ, వాటి అమలులో డిజిటల్ వేదికలు విఫలమవుతున్నాయని ఆరోపించింది. అందువల్ల సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంది. 18 ఏళ్లలోపు పిల్లలు డిజిటల్ సేవలను వినియోగించాలంటే తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకుడి అనుమతి తప్పనిసరి చేయాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. ఆ అనుమతి ఇచ్చే వ్యక్తి నిజంగానే తల్లిదండ్రి లేదా సంరక్షకుడేనని ఈ-కేవైసీ లేదా ఇతర గుర్తింపు ధ్రువీకరణ విధానాల ద్వారా నిర్ధారించాలని సూచించారు. ఇందుకోసం 2021 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమావళిలో మార్పులు చేయాలని లేదా కొత్త మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. ఇదే సందర్భంగా పిల్లల కిడ్నాప్, అపహరణ కేసుల దర్యాప్తుపై దాఖలైన మరో ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కూడా సుప్రీంకోర్టు స్పందించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి కేసుల దర్యాప్తుకు ఒకే విధమైన ప్రమాణ విధానాన్ని రూపొందించాలని కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. పిల్లలు కనిపించకుండా పోయినప్పుడు పోలీసులు వెంటనే స్పందించేలా ప్రత్యేక విధానం ఉండాలని, దర్యాప్తును నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని పిటిషన్ కోరింది. అలాగే కిడ్నాప్, అపహరణ కేసుల వేగవంతమైన విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసి ఏడాదిలోపు కేసులను పరిష్కరించే చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

# భారత్ వద్ద 190 అణ్వాయుధాలు

మెదటి పేజీ తరువాయి



పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఈ విజయాలన్నీ ఒక వ్యక్తి కృషి ఫలితం కాదని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రివర్గం, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలిసి జట్టుగా పనిచేయడం వల్లే సాధ్యమయ్యాయని చెప్పారు. ప్రతి జిల్లాలో 25 ప్రధాన ప్రాజెక్టులు, ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15 ప్రాధాన్యత అంశాలను గుర్తించి పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. టెక్నాలజీ ఆధారిత డీప్ టెక్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాల్లో వేగం, సేవల్లో నాణ్యత పెంచాలని సూచించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను వెంటనే గుర్తించి వాస్తవాలతో తిప్పికొట్టాలని అన్నారు. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రస్తుతం 13.44 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధిరేటును 15 శాతానికి పెంచాలని అధికారులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హద్దులు దాటుతున్న ప్రతిపక్షం-పాలకపక్షం

మెదటి పేజీ తరువాయి



సెప్టెంబర్ 10, (మనప్రజాప్రతినిధి) తెలంగాణ అసెంబ్లీలో గత కొన్ని రోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరుపై కూడా విస్తృత చర్చకు దారి తీశాయి. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించాల్సిన శాసనసభ వేదిక తీవ్ర వాగ్వాదాలు, పరస్పర ఆరోపణలు, నినాదాలు, సస్పెన్షన్లు, రాజకీయ ఉద్రిక్తతలకు కేంద్రబిందువుగా మారడం ఆందోళన కలిగించే అంశం. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మధ్య నెలకొన్న విభేదాలు క్రమంగా తీవ్రరూపం దాల్చి సభా కార్యక్రమాలనే ప్రభావితం చేసే స్థాయికి చేరుకున్నాయి. ఒకవైపు ప్రభుత్వం తన వైఖరిని సమర్థించుకుంటుండగా, మరోవైపు ప్రతిపక్షం తమకు మాట్లాడే అవకాశాలు కల్పించడం లేదని ఆరోపిస్తోంది. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ప్రధాన లక్ష్యం అయిన ప్రజా సమస్యలపై చర్చలు పక్కకు వెళ్లిపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుకూల పరిణామంగా చెప్పలేం. ప్రస్తుత వివాదాల కేంద్రంగా నిలిచిన అంశాల్లో ఎర్రవెల్లి ఘటన, దళితుల గౌరవానికి సంబంధించిన ఆరోపణలు, వాటిపై అధికార-ప్రతిపక్షాల మధ్య జరిగిన తీవ్ర వాదోపవాదాలు ముఖ్యమైనవి. దళిత సమాజానికి సంబంధించిన ఏ అంశమైనా అత్యంత సున్నితమైనదే. అలాంటి అంశాలు రాజకీయ చర్చల్లోకి వచ్చినప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంటుంది. అయితే వాస్తవాల నిర్ధారణ పూర్తికాకముందే రాజకీయ పార్టీలు ఒకదానిపై ఒకటి తీవ్రమైన విమర్శలు గుప్పించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తోంది. ప్రజాస్వామ్యంలో విమర్శలు అవసరమే కానీ అవి ఆధారాలతో, వాస్తవాలతో కూడుకుని ఉండాలి. రాజకీయ లాభనష్టాల కోణంలో కాకుండా సామాజిక సమానత్వం, న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోణంలో అంశాలను చూడగలిగితేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. అసెంబ్లీలో జరిగిన ఘర్షణల నేపథ్యంలో పలువురు ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ మరో కీలక చర్చకు కారణమైంది. సభలో క్రమశిక్షణను కాపాడడం స్పీకర్ బాధ్యత. సభా నియమావళిని ఉల్లంఘించిన సభ్యులపై చర్యలు తీసుకోవడం కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమే. అయితే అదే సమయంలో ప్రతిపక్ష స్వరానికి కూడా తగిన స్థానం ఉండాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో అధికార పక్షం ఎంత ముఖ్యమో, ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించడం, ప్రత్యామ్నాయ అభిప్రాయాలను వినిపించడం, ప్రజల సమస్యలను ముందుకు తేవడం ప్రతిపక్ష బాధ్యత. సస్పెన్షన్లు అవసరమైతే అవి చివరి ప్రత్యామ్నాయంగా ఉండాలి గానీ, రాజకీయ విభేదాలకు పరిష్కారంగా మారకూడదు. సభలో చర్చలకు అవకాశాలు తగ్గిపోతే ప్రజాస్వామ్య వ్యవస్థలో సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఇటీవల స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యల వివాదం కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. శాసనసభ వ్యవస్థలో స్పీకర్ పదవికి ప్రత్యేక గౌరవం ఉంది. సభను నిష్పాక్షికంగా నడిపించాల్సిన బాధ్యత ఆయనపై ఉంటుంది. అందువల్ల స్పీకర్‌ను లక్ష్యంగా చేసుకుని చేసే వ్యాఖ్యలు రాజకీయంగా ఎంతటి అసంతృప్తి ఉన్నప్పటికీ మర్యాదా ప్రమాణాలను దాటకూడదు. అదే సమయంలో స్పీకర్ నిర్ణయాలు కూడా అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతోందనే నమ్మకాన్ని కలిగించేలా ఉండాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పదవుల గౌరవం, వ్యక్తుల బాధ్యత రెండూ సమానంగా నడిచినప్పుడే సంస్థలపై ప్రజల విశ్వాసం బలపడుతుంది. ఈ మొత్తం పరిణామాల్లో అత్యంత నిరాశ కలిగించే విషయం ప్రజా సమస్యలు చర్చకు రావాల్సిన సమయంలో రాజకీయ ఘర్షణలు ప్రధానాంశాలుగా మారడం. తెలంగాణ ముందున్న సవాళ్లు చిన్నవి కావు. వ్యవసాయం, సాగునీరు, ఉపాధి, పారిశ్రామికాభివృద్ధి, విద్య, వైద్యం, పట్టణ మౌలిక సదుపాయాలు, గ్రామీణాభివృద్ధి వంటి అనేక కీలక అంశాలు ప్రజల జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలు అంటే ఈ అంశాలపై సమగ్ర చర్చలు జరగాలి, విధానాలు రూపొందాలి, ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి, ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు వెలువడాలి. కానీ రాజకీయ ఆరోపణలు, నిరసనలు, వాకౌట్లు, సస్పెన్షన్లతో సమావేశాల సమయం వృథా అయితే చివరికి నష్టపోయేది ప్రజలే. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు తమ రాజకీయ భేదాలను పక్కనబెట్టి కనీసం ప్రజా సమస్యల విషయంలో అయినా ఏకాభిప్రాయంతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలతో ముగిసిపోయే వ్యవస్థ కాదు. ఎన్నికల తర్వాత కూడా అధికార పక్షం, ప్రతిపక్షం, స్పీకర్, శాసనసభ సంస్థలు అన్నీ కలిసి ప్రజల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాల్సి ఉంటుంది. తెలంగాణ అసెంబ్లీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు రాజకీయ పార్టీలందరికీ ఒక హెచ్చరికలాంటివి. ప్రజలు ఘర్షణలను కాదు, ఫలితాలను ఆశిస్తున్నారు. నినాదాలను కాదు, పరిష్కారాలను కోరుకుంటున్నారు. ఒకరినొకరు విమర్శించుకోవడం కంటే ప్రజల సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను కనుగొనడం ద్వారా మాత్రమే రాజకీయ వ్యవస్థ తన విశ్వసనీయతను నిలబెట్టుకోగలదు. శాసనసభ గౌరవం కాపాడబడితేనే ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుంది. అందుకే అన్ని రాజకీయ పక్షాలు సంయమనం, బాధ్యత, పరస్పర గౌరవం ప్రదర్శిస్తూ సభను ప్రజల ఆశయాల వేదికగా నిలబెట్టే దిశగా అడుగులు వేయాల్సిన సమయం ఇది.

# భారత్ వద్ద 190 అణ్వాయుధాలు

మెదటి పేజీ తరువాయి



ఖాట్మండు, ఆగస్టు 31 (మనప్రజాప్రతినిధి): నేపాల్‌ను వణికించిన భారీ వరదల కారణంగా అనేక ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రకృతి విపత్తులో ఇళ్లు, భవనాలు కూలిపోవడంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ క్రమంలో ఆరేళ్ల బాలిక ఒకరు శిథిలాల కింద చిక్కుకుపోవడం స్థానికులను కలచివేసింది. వరదల కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. శిథిలాల కింద చిక్కుకున్న బాలికను రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరాయంగా శ్రమించాయి. ప్రతికూల పరిస్థితులు, శిథిలాల భారంతో ఆపరేషన్ క్లిష్టంగా మారినప్పటికీ బృందాలు వెనక్కి తగ్గలేదు. రాత్రింబవళ్లు కొనసాగిన ప్రయత్నాల ఫలితంగా బాలిక ఉన్న ప్రాంతాన్ని గుర్తించ గలిగాయి. దాదాపు 55 నుంచి 60 గంటలపాటు సాగిన కఠినమైన సహాయక చర్యల అనంతరం రెస్క్యూ సిబ్బంది బాలికను సురక్షితంగా బయటకు తీశారు. బాలికను బయటకు తీసిన క్షణంలో అక్కడ ఉన్నవారు ఆనందం వ్యక్తం చేశారు. వైద్య బృందాలు వెంటనే ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రికి తరలించాయి. బాలిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎక్కువసేపు శిథిలాల కింద ఉన్నప్పటికీ ఆమె ప్రాణాలతో బయటపడడం అద్భుతమని సహాయక సిబ్బంది పేర్కొన్నారు. ఈ ఘటన ప్రస్తుతం నేపాల్ అంతటా చర్చనీయాంశంగా మారింది. అయితే బాలిక తల్లిదండ్రుల గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. వరదల సమయంలో వారు ఎక్కడ ఉన్నారనే విషయంపై అన్వేషణ కొనసాగుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు ఇంకా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. నేపాల్‌లో సంభవించిన ఈ వరదలు భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. అనేక కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతుండగా, బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. ఆరేళ్ల బాలిక సురక్షితంగా బయటపడటం ఈ విషాద సమయంలో ఆశాకిరణంగా నిలిచింది.

# ఫలితాలే పాలనకు కొలమానం

తరువాయి భాగం





మార్పులు, అభివృద్ధి లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా అహంభావాలకు తావివ్వకుండా పనిచేయాలని సూచించిన ముఖ్యమంత్రి, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలంటే ముందుగా యాజమాన్య బాధ్యతను స్వీకరించాలని అన్నారు. ఫైళ్లు పెండింగ్‌లో ఉండటం అంటే అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నట్లేనని, ప్రజల ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండటం అంటే న్యాయం ఆలస్యమవుతున్నట్లేనని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులను నిర్భయంగా తెలియజేయాలని, సమస్యలను దాచిపెట్టకుండా బహిరంగంగా చర్చిస్తేనే పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. సాధారణ పరిపాలన కాదు, ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. శాఖలు, జిల్లాలు, సెక్రటరీలు, కలెక్టర్లు ఒకరితో ఒకరు ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంలో పనిచేయాలని చంద్రబాబు సూచించారు. “వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్“ అనే భావనతో అందరూ పనిచేస్తే స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించడం సులభమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి అధికారి ఒక జట్టు సభ్యుడిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల అంచనాలను అందుకునే విధంగా పరిపాలనలో నూతన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించిన “సీఈఓ టు వాటర్‌మ్యాన్“ కథనంపై స్పందించిన ముఖ్యమంత్రి, ఆ గుర్తింపు తనకు ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు. కరవు ప్రాంతాలకు, నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు సాగునీరు అందించడం తనకు నిజమైన సంతృప్తిని ఇచ్చిందన్నారు. నీటి భద్రత, నీటి సంరక్షణ చర్యలను గుర్తించి “వాటర్ మ్యాన్“గా అభివర్ణించడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న అధికారులు, మంత్రులు నిలబడి చప్పట్లతో ఆయనకు అభినందనలు తెలిపారు. గత 27 నెలల్లో రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టామని, రూ. 1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ. 1.50 లక్షల కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశామని చంద్రబాబు వెల్లడించారు. హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్-1, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని అందించామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి దేశానికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఈ విజయాలన్నీ ఒక వ్యక్తి కృషి ఫలితం కాదని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రివర్గం, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలిసి జట్టుగా పనిచేయడం వల్లే సాధ్యమయ్యాయని చెప్పారు. ప్రతి జిల్లాలో 25 ప్రధాన ప్రాజెక్టులు, ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15 ప్రాధాన్యత అంశాలను గుర్తించి పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. టెక్నాలజీ ఆధారిత డీప్ టెక్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాల్లో వేగం, సేవల్లో నాణ్యత పెంచాలని సూచించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను వెంటనే గుర్తించి వాస్తవాలతో తిప్పికొట్టాలని అన్నారు. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రస్తుతం 13.44 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధిరేటును 15 శాతానికి పెంచాలని అధికారులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై జగన్ సంచలన ఆరోపణలు

తరువాయి భాగం



అమరావతి, సెప్టెంబర్ 10, (మనప్రజాప్రతినిధి) ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ఆరోపించారు. ఈ వ్యవహారంలో జరిగిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసత్యాలను ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. మెగా డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలకు సంబంధించిన అన్ని ఆధారాలను త్వరలోనే సమగ్రంగా ప్రజల ముందుకు తీసుకువస్తానని స్పష్టం చేశారు. నియామక ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని జగన్ ఆరోపించారు. ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ వంటి అత్యంత కీలక బాధ్యతలను ఒకే వ్యక్తికి లేదా ఒకే సంస్థకు ఎలా అప్పగించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యవస్థలో అవకతవకలకు అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఎస్‌సీఈఆర్‌టీ విభాగంలో పనిచేస్తున్న నవీన్ అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చిందనే అంశంపై కూడా జగన్ ప్రశ్నలు లేవనెత్తారు. అసలు మొదటి ర్యాంక్ సాధించిన నవీన్‌కు ఉద్యోగం ఎందుకు నిరాకరించారో ప్రభుత్వం ప్రజలకు వివరించాలని కోరారు. ర్యాంకుల కేటాయింపు, ఎంపికల ప్రక్రియలో అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై స్వతంత్ర దర్యాప్తు జరిగితే వాస్తవాలు బయటపడతాయని అభిప్రాయపడ్డారు. స్పోర్ట్స్ కోటాకు సంబంధించి జీవో నంబర్ 4, జీవో నంబర్ 47లను తీసుకొచ్చి నిబంధనలను ఎందుకు మార్చారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని జగన్ డిమాండ్ చేశారు. పరీక్షలు నిర్వహించకుండానే 372 మందికి నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా ఉద్యోగాలు కట్టబెట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. అర్హత లేని వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ‘జూడో‘ క్రీడ పేరుతో ఏకంగా 39 మందికి అక్రమంగా సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు ఇచ్చారని జగన్ ఆరోపించారు. క్రీడా కోటాను కొందరి ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారని విమర్శించారు. అర్హులైన అభ్యర్థులు నష్టపోయేలా వ్యవస్థను మార్చేశారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల మెరిట్‌కు అన్యాయం జరిగిందని, దీనిపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ అక్రమాలపై తమ పార్టీ ఆధారాలతో సహా ప్రశ్నిస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కోపం వచ్చి బీపీ పెరుగుతోందని జగన్ ఎద్దేవా చేశారు. మంత్రి నారా లోకేశ్‌ను కాపాడుకోవడానికే ప్రభుత్వం తాపత్రయపడుతోందని ఆరోపించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ సెప్టెంబర్ 10:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాలు జారీ చేశారు ప్రస్తుతం శాసనసభ సమావేశాల్లో పాల్గొంటున్నందున వారి సూచనల మేరకు మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయులు యువ నాయకులు బత్తుల ఈశ్వర్ గణేష్ తో కలిసి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మౌయిజ్ కోడిరెక్క ఇంద్ర కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటానికి ప్రతీకగా నిలిచిన వీరనారి అని కొనియాడారు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం తెగువ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు తెలంగాణ ప్రజల హక్కులు ఆత్మగౌరవం కోసం ఐలమ్మ గారు చేసిన పోరాటాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు రజక సంఘం నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు 30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

- ఆపదలో ఉన్న పేదలకు కొండంత అండ
- కాంగ్రెస్ ప్రభుత్వంలో పది లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం
- గత బిఆర్ఎస్ లో పేదల సొమ్ము దోచుకున్నారు
- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ






మనప్రజాప్రతినిధి// మహమ్మద్ గౌస్ సెప్టెంబర్10 సిద్దిపేట:ఆపదలో ఉన్న పేదలకు కొండంత అండగా నిలవడమే మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు 30,21,000 లక్షల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య ఖర్చుల భారంతో నలిగిపోతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేగంగా అత్యంత పారదర్శకంగా ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఏ ఒక్క నిరుపేద కుటుంబం వైద్యానికి దూరం కాకూడదని ఉచితంగా కార్పొరేట్ హాస్పిటల్లో 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో అక్రమాలు, తీవ్ర అవినీతి జరిగాయని ఆరోపించారు. అప్పటి మంత్రి హరీశ్‌రావు పీఏ ఈ వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దళారీ వ్యవస్థను రద్దు చేసి అర్హులైన ప్రతి పేదవాడికి నేరుగా సహాయం అందేలా పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి మార్గదర్శకత్వంలో సిద్దిపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు. తమకు ఆర్థిక సాయం అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి, పూజల హరికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు మాకు అండగా నిలిచిన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్, సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కాలీముద్దిన్ అహ్మద్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, దాస అంజన్న, మార్క సతీష్, అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, డీసీసీ మైనారిటీ జిల్లా చైర్మన్ రషద్, పయ్యావుల ఎల్లం యాదవ్, రాజబహదూర్ రెడ్డి, వాహబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు అశోక్, డీసీసీ కార్యదర్శి చెంది శ్రీనివాస్ ముదిరాజ్, దేశెట్టి నరేష్, అంబటి మహేష్, పవన్, చోటా అజమాత్, లహరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారుజామునేబి ఆర్ ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు



మనప్రజాప్రతినిధి// మహమ్మద్ గౌస్ 10 చిన్నకోడూర్ :సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని బీ ఆర్ ఎస్ వి నాయకులు ముట్టడిస్తారనే సమాచారంతో విద్యార్థి నాయకులు గణగోని శ్రవణ్ గౌడ్, చెట్టుపల్లి భానుచందర్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డిలను పోలీసులు తెల్లవారుజామునే 5:30 గంటలకే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల నిరసన హక్కును అణచి వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధ మన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా, నిరసనలకు ముందే అరెస్టులు చేయడం సరికాదన్నారు. అరెస్టులు, నిర్బంధాలతో విద్యార్థుల గొంతుకను అణచలేరు.. విద్యార్థుల హక్కుల కోసం మాపోరాటంకొనసాగుతుందని వారు తెలిపారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మకు నివాళులు....



వెల్దుర్తి మన ప్రజాప్రతినిధి ముకుంద్ :వెల్దుర్తి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ దండెం ఆదర్శ్ మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ చేసిన పోరాటం, త్యాగం నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ జీవిత చరిత్రను యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం ఆదర్శ్ ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్ బిజెపి జిల్లా నాయకులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ రజక సంఘం సభ్యులు, వర్షపల్లి నాగేష్, కుమార్, మహేష్, బాలేష్, రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విద్యార్థి విభాగానికి నూతన ఉత్సాహం




వెల్దుర్తి మనప్రజాప్రతినిధి ప్రతినిధి సెప్టెంబర్ 10:మెదక్ జిల్లా ఎన్ ఎస్ యు అధ్యక్షుడిగా వెల్దుర్తి మండలం మన్నెవారి జలాల్ పూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు చిట్యాల అక్షయ్ గౌడ్ నియమితులయ్యారు.తన తండ్రి లిచిట్యాల రామా గౌడ్ లి గతంలో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసి పార్టీకి ఎనలేని సేవలు అందించారు. తండ్రి బాటలోనే కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ విద్యార్థి విభాగంలో తనదైన ముద్ర వేసిన అక్షయ్ గౌడ్ కు అధిష్టానం ఈ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా అక్షయ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకట స్వామికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా అక్షయ్ గౌడ్ కు పలువురు కాంగ్రెస్ నాయకులు, నాయకులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అక్షయ్ గౌడ్ తెలిపారు.జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన అక్షయ్ గౌడ్ కు వెల్దుర్తి మండల వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# టి యూ జె ఏ సి మండల కమిటీ ఎన్నిక



మనప్రజాప్రతినిధి //తిరుమలగిరి:తిరుమలగిరి మండల కేంద్రంలోనితెలంగాణ ఉద్యమ జె ఏ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ భైరబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. మండలాధ్యక్షునిగా గాదరబోయిన లింగయ్య, ప్రధానకార్యదర్శి గా వంగరి బ్రహ్మం, ఉపాధ్యక్షులు గా నీర్మాల బాలకృష్ణ, కార్యదర్శిగా బాకీ శ్రీనివాస్, కోశాధికారిగా పోతరాజు యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఎర్రబెల్లి వెంకన్న, సలహాదారులుగా దుస్సా రామ్మూర్తి, చోళ్ళేటి రాములు లను అదేవిదంగా తిరుమలగిరి మున్సిపల్ టౌన్ అధ్యక్షునిగా కొండా సోమయ్య, ఉపాధ్యక్షులుగా కందుకూరు మహేష్ విద్యార్థి జేఏసీ అధ్యక్షునిగా నాగుల గాని హరీష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భైరబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 13 వ తేదీన తిరుమలగిరి మండలం కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ చాంద్ పాషా, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టాలి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ సెప్టెంబర్ 10:మిర్యాలగూడ ప్రాంతంలో పెరుగుతున్న పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడాలని తెలంగాణ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు అసెంబ్లీ సమావేశంలో మిర్యాలగూడ ప్రాంతంలోని పరిశ్రమల కాలుష్య సమస్యను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు ఇప్పటికే ఈ ప్రాంతంలో అనేక మిల్లులు పవర్ ప్లాంట్లు సిమెంట్ ఫ్యాక్టరీలు పెన్నా పవర్ బొగ్గు పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు తాజాగా విత్తనాల పరిశ్రమలు కూడా ఏర్పాటు కావడంతో కాలుష్య తీవ్రత మరింత పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు పరిశ్రమల కారణంగా సమీప గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యవసాయ భూములు క్రమంగా పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు కలుషిత నీటి వల్ల భూగర్భ జలాలు సాగునీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు దామరచర్ల మండలంలోని వాడపల్లి ఇరిక్కిగూడెం అడవిదేవులపల్లి ముది మాణిక్యం, చిట్యాల తదితర గ్రామాలకు కృష్ణా జలాలను మోటార్ల ద్వారా సరఫరా చేస్తున్న నేపథ్యంలో కలుషిత నీరు తాగునీటి వనరుల్లోకి చేరకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు పరిశ్రమల కాలుష్యంపై సంబంధిత శాఖలతో సమగ్రంగా పరిశీలన చేయించి నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఘనంగా చాకలి ఐలమ్మ 41 వర్ధంతి వేడుకలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి వేడుకలను గురువారం దుద్దెడ,బందారం గ్రామంలోని ఆమె విగ్రహం వద్ద రజక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం రాష్ట్ర నాయకులు దుర్గయ్య నేతృత్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దుద్దెడ గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డమీది రామస్వామి, గ్రామ రజక సంఘం అధ్యక్షులు బుజ్జి గారు మల్లయ్య, బుచ్చయ్య తదితరులు హాజరయ్యారు. వారు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమ, త్యాగం అమూల్యమైనవని అన్నారు. ఆమె ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతంగా పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పెద్దశీకుల దేవేందర్, నర్సింలు, లక్ష్మణ్, నాయకులు చిట్యాల నర్సింలు, బసవరాజ్, రవి, బాలయ్య, నర్సింలు, రాజు, యాదగిరి, రాములు, కర్ణాకర్, అశోక్, మహేష్, శంకర్ సర్వయ్య, బిక్షపతి సాయిలు, రజక సంఘాల ప్రజాప్రతినిధులు, రజక సోదరులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్



మన ప్రజా ప్రతినిధి కొండపాక :కుకునూరు పల్లి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను సిద్దిపేట ప్రోగ్రాం మేనేజర్ బాయిని సంపత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్లోని రికార్డులు, వైద్య పరికరాలు, మందుల స్టాక్ ను పరిశీలించి వాటి పనితీరును తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర కేసు సమాచారం అందిన వెంటనే 30 సెకన్లలోపు అంబులెన్సు ప్రారంభించి, బాధితులకు ప్రథమ చికిత్స అందిస్తూ సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంపత్ సూచించారు. విధుల్లో ఎటువంటి లోటుపాట్లు ఏర్పడినా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో మెడికల్ ఎమర్జెన్సీ టెక్నీషియన్ బి. రాజు, పైలట్ కె. భాను ప్రసాద్ పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్ జి ఎఫ్ క్రీడలు బహుమతుల ప్రధానం చేసిన సర్పంచ్



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 10,:చేగుంట మండలంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ పోటీలలో గెలుపొందినటువంటి క్రీడాకారులకు చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్ బహుమతులను ప్రదానం చేసారు,. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు శారీరక,మానసిక వికాసానికి,తోడ్పడతాయని, గెలుపు ఓటములు సమానంగా స్వీకరించడానికి, నాయకత్వశీ పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ ఆటలతోపాటు చదువులలో కూడా రాణించి,జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో చేగుంటను గుర్తింపు తేవాలని అన్నారుఈ కార్యక్రమంలో మక్కరాజుపేట కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటరామిరెడ్డి, చందాయిపేట హెచ్ఎం విట్టల్ రెడ్డి, తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, పిఆర్టియు మండల అధ్యక్షులు నాగరాజు, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు నరసింహారావు, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి మనోహర్రావు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మణిరామ్, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, పీడీ లు మంజులత, శంకర్, గిరిజ, రజిత, నరేష్,నవీన్ బాల్రాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి ఘన నివాళులర్పించిన రెడ్డి శెట్టి శ్రీనివాస్,శంకర్ గౌడ్ కాలనీవాసులు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు నేడు శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో అత్యంత ఘనంగా నిర్వహించారు.శ్రీ లక్ష్మీనరసింహ జలనీలా రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక విగ్రహం వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఉదయం ప్రజా ప్రతినిధులుకాలనీవాసులు,అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ ఫేస్`I వెల్ఫేర్ అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే రజక సంఘం అధ్యక్షులు గుమ్మడి రాజు వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, గోపి, సోమన్న, పిట్టల వీరయ్య, పిట్టల సంపత్, పిట్టల శ్రావణ్, పాపయ్య, సింగారపు కొమురయ్య, సిరికొండ శంకరయ్య, కాస్పరాజు శంకర్, సింగారపు బుచ్చి రాములు, చట్టు సుమన్, కొండ్రాతి నరేష్, అక్కినపల్లి రాములు, సి.హెచ్. యాకయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్లోని అంబేద్కర్ నగర్ ధోబీఘాట్లో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.తెలంగాణ సాయుధ పోరాటంలో నిరంకుశత్వానికి,దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. పేదలు,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మరియు జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్లా వినయ్, గాజ్వెల్ శంకర్,పొలాస సాయి,రఫీక్, డిఎస్ఎస్ వెంకటేష్, మంద ఆనంద్, రాజు యాదవ్,ఎరకల వెంకటయ్య, స్వామి, కరుణాకర్,ముక్క నర్సింహులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తి, ధైర్యం, ఆత్మగౌరవం సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం,సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు

# చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ జిల్లా కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జనగామ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్,పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరీ విముక్తి కోసం ధైర్యంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మహిళా సభ్యురాలు చిట్యాల శ్వేత,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెనిషాలోం,వివిధ శాఖల జిల్లా అధికారులు,రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన రెడ్డి శెట్టి శ్రీనివాస్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ ధోబీఘాట్ వద్ద వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సదానంద్,మాజీ కార్పొరేటర్లు ఎడ్ల శ్రీనివాసరెడ్డి,కూతడి సాయికుమార్,నాయకులు మారగొని వెంకటేష్, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శాగంటి వెంకటేష్ మాట్లాడుతూ, సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలు చూపిన ఐలమ్మ స్ఫూర్తితో రజకుల హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.అనంతరం ప్రభుత్వం దృష్టికి పలు కీలక డిమాండ్లను తీసుకెళ్లారు,రజకులకు విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక రంగాలలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తగిన అవకాశాలు కల్పించాలి.ట్యాంక్ బండ్పై విగ్రహం:హైదరాబాద్ ట్యాంక్ బండ్పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి, దానిని పార్లమెంటుకు పంపి ఆమోదింపజేయాలి.ఉచిత విద్యుత్ బిల్లులు: రజకుల ఉచిత విద్యుత్ మీటర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి.ఈ కార్యక్రమంలో టి ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మైలారం జనార్ధన్, పొలాస సాయికుమార్, పొలాస అశోక్, పోలాస కిరణ్, చీమల కొండూరు యాదగిరి, అబ్బగోని రాజు, చిట్యాల సత్తయ్య, సిద్దయ్య, కే గిరి, ఎం ఉపేందర్, ఎల్లమ్మ, బుచ్చమ్మ, నరసమ్మ,కవిత,తదితరులు స్థానిక రజక సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

# సబ్‌స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున రైతులందరు ధర్నాకు



మనప్రజాప్రతినిధి// అక్బర్ పేట భూంపపల్లి :అక్బర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున రైతులందరు ధర్నాకు రావాలి సెప్టెంబర్ 11న ఉదయం 9 గంటలకు భారీ ధర్నా బొప్పాపూర్ సర్పంచ్ భాను రైతులకు సరిపడా 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలిమండలంలోని రైతులంతా స్వచ్ఛందంగా తరలిరావాలి.అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని రైతులకు ప్రస్తుతం రోజుకు కేవలం 6 నుంచి 8 గంటలు మాత్రమే 3 ఫేజ్ విద్యుత్ సరఫరా అందుతుండటంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో పంటలకు నీటి అవసరం పెరిగిన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు...రైతులకు హామీ ఇచ్చిన విధంగా వ్యవసాయానికి సరిపడా సమయం 3 ఫేజ్ విద్యుత్ సరఫరా అందించాలని, విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు ఉదయం 9.00 గంటలకు అక్బర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతు ధర్నా నిర్వహించనున్నాము.రైతులందరూ తమ గ్రామాల నుంచి స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాలో పాల్గొని, రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తమ మద్దతు తెలియజేయాలని కోరుతున్నాము.తేదీ సెప్టెంబర్ 11సమయం: ఉదయం 9.00 గంటలకు స్థలం అక్బర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్

# నిరుపయోగంగా పడి ఉన్న టాయిలెట్స్



చిలుకూరు (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)బేతవోలు గ్రామం లోని :నిర్వహణ లోపంతో నిరుపయోగంగా పడి ఉన్న బేతవోలు ఎస్బిఐ బ్యాంకు టాయిలెట్స్ చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో నిర్వహణ లోపంతో టాయిలెట్స్ నిరుపయోగంగా పడి ఉన్నవి, నిర్వాహనకు శాఖకు నిధులు జమవుతున్నాయా లేక జమ అవుతున్న శాఖా సంబంధిత కార్యనిర్వాహణ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఈ విధంగా ఉన్నవా అని, బేతవోలు గ్రామంలో సుమారు చుట్టుపక్కల ఏడు గ్రామాల నుండి నిత్యం డ్వాక్రా సంఘాల మహిళలు వచ్చి పోతుంటారు, ఖాతాదారులు వచ్చిపోతుంటారు అని నిర్వాహన నిర్లక్ష్యంతో వాటిని వినియోగించడానికి కష్టంగా ఉందని మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వీటిని వెంటనే ఉపయోగంలోకి తీసుకొని రావాలని బిజెపి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు పొరెల్లి మహేష్ అన్నారు

# నాగుర్ కె లో ఏకరూప దుస్తువుల పంపిణీ



మనప్రజాప్రతినిధి//కంగ్తి:కంగ్తి మండల నాగుర్–కె ప్రాథమిక పాఠశాలలో గురువారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ మహానంద మరియు ప్రధానోపాధ్యాయులు రవీందర్ " తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తువులు , బెల్ట్ మరియు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహానందా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సుశిక్షితమైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను భోదించడం జరుతుందన్నారు. బడిఈడు వయస్సు కలిగిన వారిని బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు, షూస్ లను ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంతో పాటు వారానికి మూడు సార్లు గ్రుడ్లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అన్నివిధాలా సదుపాయాలు కల్పిస్తున్నందున, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, విజయ్ కుమార్ మరియు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ పోరాటస్ఫూర్తి చాకలి ఐలమ్మ ఆశయాలను సాధిద్దాం



నేరేడుచర్ల: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )తెలంగాణ వీరనారి, ధైర్యసాహసాలకు ప్రతీక అయిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె సేవలను, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బీసీ హక్కుల సాధన సమితితెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూలీలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. భూస్వాములు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ఆమె చూపిన తెగువ, ఆత్మగౌరవం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.సామాజిక అసమానతలు తొలగి, బీసీలతో పాటు అన్ని బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ మరియు ఆర్థిక రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం లభించేలా ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పించిన వారిలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, మాజీ మార్కెట్ చైర్మన్ యశోద రాములు, ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఇన్సాఫ్ మండల కన్వీనర్ ఎస్.కె సయ్యద్ పాషా,, రెడ్డిపల్లి వినయ్ కేతవరపు రాంప్రసాద్ మొగరాల ఉదయ్, శివ నాగుల్ మీరా పాల్గొన్నారు

# ఇల్లంతకుంట మండలంలో యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు

## బిజెపి మండల నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 10 సెప్టెంబర్ :ఇల్లంతకుంట మండలంలోని రైతులు యూరియా కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బీజేపీ మండల నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారిని కలిసి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఫెర్టిలైజర్ సేల్ యాప్ /ఫ్రేమ్ వర్క్ ద్వారా ఎరువుల కేటాయింపు జరిగినప్పటికీ ఇతర మండలాలు వారు యాప్ లో ముందుగా బుక్ చేసుకోవడం వల్ల మండల రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం జరుగుతుందన్నారు. ఇల్లంతకుంట మండలంలో రైతుల సంఖ్య, సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుంది కాబట్టి పెర్టిలైజర్ ఫ్రేమ్ వర్క్ యాప్ లో మండలానికి సపరేట్ అలాట్మెంట్ ఉండేటట్లు అధికారులను ఆదేశించాలని కోరారు. వ్యవసాయ జిల్లా అధికారి స్పందించి సత్యమే సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మేకల మల్లేశం, మిట్టపల్లి మధుసూదన్ రెడ్డి సామ సంతు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఎస్ఐ వెంకన్న



మనప్రజాప్రతినిధి//సెప్టెంబర్ 10 గుర్రంపోడు :రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గుర్రంపోడు పోలీస్ శాఖ పిలుపునిచ్చింది. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ.. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తప్పనిసరనిరాత్రి వేళల్లో నిబంధనల ప్రకారం లౌడ్‌స్పీకర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరుగుతుంది. అనుమతించిన సమయంలోనూ పరిమిత సౌండ్‌తోనే మైకులు వాడాలినిమజ్జన ఊరేగింపుల సమయంలో వాహనాల రాకపోకలకు, సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు రూట్ మ్యాప్స్ అనుసరించాలిప్రతి మండపం వద్ద నిర్వాహకులు స్వచ్ఛందంగా నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనిపండుగలను శాంతియుతంగా ముగించేందుకు నిర్వాహకులు, ప్రజలు, కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రముఖులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుప్త నిధుల కొరకు అక్రమ తవ్వకాల కోసం ప్రయత్నం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:8 మంది అరెస్ట్ చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉంద్రు గొండ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పురాతన ఆలయాల పరిసర ప్రాంతాల్లో గుప్త నిధుల కోసం అక్రమంగా తవ్వకాలు చేస్తున్న 10 మందిని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే చివ్వెంల పోలీస్ వారు వెళ్ళి 06.09.2026 తెల్లవారుజామున సుమారు 04:00 గంటలకు కేషరాజు కుంట కట్ట వద్ద అనుమానాస్పదంగా తవ్వకాలు చేస్తున్న వ్యక్తులను గుర్తించారు. వారి వద్ద నుంచి గుప్త నిధుల కోసం వాడుతున్న మెటల్ డిటెక్టర్, స్కానర్, లొకేటర్ తదితర పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఉంద్రుగొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ఛైర్మన్ చకిలం కృష్ణ కుమార్గారి ఫిర్యాదు మేరకు చివ్వెంల ఎస్సై వి మహేశ్వర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సూర్యాపేట రూరల్ సిఐ జి రాజశేఖర్ ఆధ్వర్యంలో చివ్వెంల ఎస్సై వి మహేశ్వర్ 08 మంది నిందితులను అదుపులోకి తీసుకుని గురువారం రోజు అరెస్ట్ చేయటం జరిగినది నిందితుల వివరాలు పచ్చిపాల మధు, యల్లాల శ్రీకాంత్, భూతరాజు శివ, నకిరేకంటి గోపి, చర్లపల్లి ప్రణయ్ కుమార్, రాపాని తిరుపయ్య, కడారి సైదులు, భూక్యా తులశ్య స్వాదీన పరుచుకున్న వివరాలు 1.మెటల్ డిటెక్టర్,2. స్కానర్, 3.లొకేటర్,4.సెల్ ఫోన్ లు ఒక టాబ్,5.ఒక డ్యూయట్ స్కూటీ –ప్రజలు గుప్త నిధుల పేరుతో జరిగే మోసాలను నమ్మవద్దని, ఇలాంటి కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు

# ఘనంగా చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 10:తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత, చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం చేగుంట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం సభ్యులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు.కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి రవి, సంఘం సభ్యులు బాలేష్, విజయ్, సాదుల్లా, శరత్, సురేష్, సాయిబాబా, శ్రీధర్, నర్సింలు, ఆంజనేయులు, నవీన్, సంపత్, మల్లేష్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 10 గుర్రంపోడు: సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ గుర్రంపోడ్ మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ గుర్రంపోడ్ మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 1947 సెప్టెంబర్ 17న నిజాం క్రూర పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిందని, ఈ చారిత్రక రోజును ప్రభుత్వం అధికారికంగా జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా, తెలంగాణ పోరాట చరిత్రను రాబోయే తరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించే వరకు బీజేపీ ఆధ్వర్యంలో దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనరల్ సెక్రటరీలు ముసుగు పృథ్వీ, జినుకాల వెంకటేష్, దీజేపీ మండల అధ్యక్షులు తూటిపల్లి రామకృష్ణ, నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా మీడియా కో-కన్వీనర్ పడమటి యాదగిరి, ళాదీజ మోర్చా నాయకులు వెంకటాపురం శ్రీను, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కాసర్ల సురేష్, మరియు బీజేపీ ముఖ్య నాయకులు కృష్ణ, శ్రవణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు నంది నాగమ్మ మృతికి ఘన నివాళులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. జనగామ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలిగా సేవలందించిన నంది నాగమ్మ,మృతి చెందడంతో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్,వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,పట్టణ ముఖ్య నాయకులు పాల్గొని నంది నాగమ్మ,పార్థివదేహానికి నివాళు లర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. ఆధిపత్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని మోస్తూ దొరలను గడీలనుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్థిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన వీరవనిత, తెలంగాణ పౌరుషాన్ని,త్యాగాన్ని,పోరాటాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన,పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నలభై ఒకటవ వర్ధంతి సందర్భంగా చేర్యాల పట్టణ రజక సంఘము అధ్యక్షుడు శివగారి అంజయ్య స్థానిక రజక కమ్యూనిటీ హాల్ వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శనిగారి యాదగిరి,తుమ్మలపల్లి అంజయ్య,శనిగారి మల్లయ్య,తుమ్మలపల్లి శ్రీనివాస్,ఎర్రోళ్ల పరశురాములు,తుమ్మలపల్లి కనకయ్య,రాచకొండ శ్రీనివాస్,బసవరాజు శ్రీశైలం,రాచకొండ వెంకటేష్,సత్యం, పోచయ్య,శనిగారి విష్ణు,యశ్వంత్,బసవరాజ్ శివ,శనిగారి శ్రీనివాస్,తుమ్మలపల్లి శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు మండలంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 10, గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 41వర్ధంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం రజాకారులపై పోరాటం చేసిన తెలంగాణ వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. వర్ధంతి సందర్భంగా బూసి రెడ్డి ఫౌండేషన్ వారి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుర్రంపోడు రజక సంఘం నాయకులు అయితరాజు నాగరాజు, పోలేపల్లి భద్రయ్య, ముష్టిపల్లి ఆంజనేయులు, పోలేపల్లి వెంకటయ్య, పోలేపల్లి నరసింహ, పోలేపల్లి రమేష్, పగిళ్ల శ్రీను, దుర్గారావు, మహేష్, జిపిఓ శ్రీనివాసులు, మడేల్ యాదయ్య, పోలేపల్లి అంజయ్య, ముష్టిపల్లి లింగస్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువులను సత్కరించిన ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు



ఉండి సెప్టెంబర్ 10 మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక న్యూస్ రిపోర్టర్: ఉండి నియోజకవర్గంలో శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు గురువులు నవ సమాజ నిర్మాతలని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఈఓ లు మండల వ్యాప్తంగా పలువురు ఉపాధ్యాయులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఆర్ టియు ఎన్నికల్లో నూతన కార్యావర్గం ఎన్నిక




మన ప్రజాప్రతిని కొండపాక మండల్:గురువారం రోజున PRTU కొండపాక మండల సర్వసభ్య సమావేశం,నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఇట్టి సమావేశంలో రాబోయే రెండు సంవత్సరాలకు గాను పిఆర్టియు కొండపాక మండలశాఖ అధ్యక్షులుగా నర్రా రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శిగా మహదేవ్ రాజు,ఇతర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి టిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదరాసపల్లి శశిధర శర్మ,టిఆర్టియు మాసపత్రిక సంపాదక వర్గ సభ్యురాలు లక్కిరెడ్డి విజయ హాజరయ్యారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ మండలంలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన, ఉపాధ్యాయులకు సంబంధించిన ఏ ఇతర సమస్యలైన మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్తూ జిల్లా నాయకత్వంలో ముందుకు వెళుతూ విశిష్ట సేవలు అందించడానికి మరింత కృషి చేస్తామని తెలియజేశారు

## చంద్రబాబు వివాహ వార్షికోత్సవం సందర్భంగా విరాళం



పాలెం సెప్టెంబర్ 10 మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక : సీఎం నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత మంచి జరగాలని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. గంటా త్రిమూర్తులు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరం నియోజకవర్గం తోలేరు గ్రామ పంచాయతీ పడమటిపాలెం గ్రామంలోని నిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ ఆలయాన్ని డా. గంటా త్రిమూర్తులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, ఆలయ అభివృద్ధి కోసం రూ. 25 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింతగా పెంపొందాలని ఆకాంక్షించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అన్ని స్థానాల్లో ఘన విజయం సాధించి, ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వేంద్ర లీలాకృష్ణ, క్లస్టర్ -2 కో కన్వీనర్ కడలి వాసు,యలమంచిలి శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి వెంకటేశ్వరావు, కాపా అమర్ బాబు, వీరవల్లి సత్యనారాయణ,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత,మైనార్టీ కౌన్సిలర్లకు చిన్నచూపు ఎందుకు..?




జనగామ నియోజకవర్గం దళిత,మైనార్టీ కౌన్సిలర్ల పట్ల చైర్‌పర్సన్ బాలమణి అనుచితంగా,చులకనగా వ్యవహరిస్తున్నారని పలువురు దళిత,మైనార్టీ కౌన్సిలర్లు ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు వెళ్లిన తమను గౌరవించకుండా మీకు తలకాయ ఉందా? అంటూ అవమానకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు,వివక్షపూరిత వైఖరి ఇదే మొదటి సారి కాదని,గతంలో కూడా పలుమార్లు తమ పట్ల ఇదే తరహాలో చులకనగా వ్యవహరించారని వారు పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులమైన తమను అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చైర్‌పర్సన్ కడకంచి బాలమణి తమ పట్ల ప్రవర్తించిన తీరుపై దళిత,మైనార్టీ కౌన్సిలర్లు పానుగంటి సువార్త,మంజుల,సాజిత్,పాతిమా సమద్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐకి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చైర్‌పర్సన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. దళిత,మైనార్టీ ప్రజాప్రతినిధులను అవమానించడం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సహించబోమని కౌన్సిలర్లు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై సీడీఎంఏ కి,తెలంగాణ మహిళా కమిషన్ కి,ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమశీ లో బిఆర్ఎస్ నాయకులు బల్దే సిద్ధిలింగం,మల్లిగారి రాజు,తిప్పరపు విజయ్,ఉల్లెంగుల సందీప్,తిరుమల్ రెడ్డి,గుర్రం నాగరాజు,సలీమ్,గులామ్,ఇరుగు సిద్ధులు,జానీ,రిజ్వాన్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ గారికి మట్టి వినాయకుడి విగ్రహం అందజేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఉప్పల్ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి మట్టి వినాయకుడి విగ్రహాన్ని అందజేయడం జరిగింది. ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి గత కొంతకాలంగా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణహిత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజలను ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి మద్ది యుగేందర్ రెడ్డి అలెగ్జాండర్ సంపత్ గౌడ్ రమేష్ గౌడ్తదితరులు పాల్గొన్నారు. మట్టి వినాయకుడు పర్యావరణానికి రక్షణ, భక్తికి ప్రతీక" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఆచంటలో ఇంటింటికి ప్రజా సంక్షేమూ కార్యక్రమము



నెగ్గిపూడి సెప్టెంబర్ 10 మన ప్రజాప్రతినిధి : అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యముతో గురువారం పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం లో ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు డ్రైనేజీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు పూలమాలతో స్వాగతం పలికారు